www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 06 | జూలై | 2025 పేజీలు : 8

## జోరుగా.. హుషారుగా..!



-పల్లెల్లో ఊపందుకున్న వరి నాట్లు
-చెరువులు, కుంటల్లో జలకళ
-పొలం గట్లను శుభ్రం చేస్తున్న రైతన్నలు
-వర్షాలతో అన్నదాతల ఆనందం

వివరాలు 2లో..







# పెరుగుతున్న దాబాల వ్యాపారం..!

- ఆసక్తి చూపుతున్న ఆహార ప్రియులు
- మద్యంతో తప్పని ఘర్షణలు

ఒకప్పుడు పెద్ద పెద్ద నగరాల శివార్లకే పరిమితమైన దాబాల సంస్కృతి ఇప్పుడు పల్లెలకు పాకింది. ప్రధాన రహదారులు, మండల కేంద్రాలు, ప్రధాన గ్రామాల చుట్టూ దాబాలు వెలుస్తున్నాయి. దాబాలలోని ఆహార పదార్థాల పట్ల ఆహార ప్రియులు ఆసక్తి చూపుతుండడంతో దాబాలలో వ్యాపారం మూడు కర్రీలు, ఆరు రోటీలు అన్నట్లుగా వర్ధిల్లుతుంది. మద్యం ప్రియులకు దాబాలు వరంగా మారాయి. కొన్ని దాబాలలో మద్యాన్ని కూడా అనుమతిస్తున్నారు. దీనతో మద్యం మత్తులో ఘర్షణలకు దాబాలు వేదికవుతున్నాయి. కొన్ని దాబా హోటళ్ల వ్యాపారం స్టార్ హోటళ్లను తలదన్నే రీతిలో సాగుతుందంటే ఆశ్చర్యం కలుగక మానదు.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో

## కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం



**ప్రజాపక్షం/ మధిర :** కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకంగా ఉండాలని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. శనివారం మధిరలోని రిక్రియేషన్ క్లబ్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్(ఐఎఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామిషన్ ఇన్ క్రిమినల్ కేసెస్, ప్రొఫెషల్ ఎథిక్స్ అనే అంశాలపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన

- హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ప్రధానంగా పనిచేస్తున్నట్లు కన్పిస్తుందని, దానికంటే కక్షిదారుడి మొఖం మీద కనపడే సంతృప్తే 10 రెట్ల ఫీజుతో సమానమన్నారు. ప్రస్తుతం న్యాయం కాస్ట్లీగా మారిందని, సామాన్యుడు సుప్రీం కోర్టు మెట్లు ఎక్కే పరిస్థితి లేదన్నారు.

మిగతా 2లో..

## అడ్మిషన్లు తెలంగాణలో.. చదువులు ఆంధ్రాలో..!



(ఫైల్)

**ప్రజాపక్షం/భద్రాచలం :** కొన్ని ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలు కాసుల కక్కుర్తితో వక్రబుద్ధిని ప్రదర్శిస్తున్నాయి. అడ్మీషన్లు ఇక్కడ చేర్చుకుని ఆంధ్రా కాలేజీలతో కుమ్మక్కై అక్కడ చదువులు చెప్పిస్తున్నారు. కొసమెరుపు ఏంటంటే ఇందు కోసం కూడా అదనపు ఫీజు గుంజుతుంటారు. దీంతో కొందరు విద్యార్థులకు స్వరాష్ట్రంలోనే తీరని అన్యాయం జరుగుతోంది. ఆంధ్రా కాలేజీల్లో చదివితే

- ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిస్తున్న ఇంటర్ కళాశాలలు
-కరువైన పర్యవేక్షణ

తప్పకుండా నీట్, ఎంసెట్ ర్యాంకులు వచ్చి సీట్లు వస్తాయనే ఉద్దేశ్యంతో ఈ కథకు తెరలేపారు. తెలంగాణ రాష్ట్రంలోని

మిగతా 2లో..

# పెరుగుతున్న దాబాల వ్యాపారం..!

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దశాబ్ద కాలంలో ఆహార వ్యాపారం గణనీయంగా పెరిగింది. ఇంటి వంటల కంటే బయట ఆహార పదార్థాలను ఆరగించేందుకు మక్కువ చూపుతున్నారు. దీనితో ఆహార వ్యాపారం నిర్వహించే హోటళ్లు విపరీతంగా వెలిశాయి. వారాంతంలో కుటుంబంతో సహా బయట భోజనం చేయడం ఈ మధ్య ఒక అలవాటుగా మారింది. కొందరు దీనిని స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారు. ఈ క్రమంలోనే శివారు ప్రాంతాల్లో విశాలమైన ప్రదేశాలల్లో సరికొత్త పద్ధతుల్లో దాబాలను ఏర్పాటు చేశారు. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఒడిశా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన వారు దాబాలు నిర్వహించే వారు. ఇటీవల దాబాల వ్యాపారం లాభసాటిగా ఉండడంతో స్థానికులు సైతం దాబా నిర్వహణలోకి వచ్చి రాజస్థాన్, ఒడిశా, పంజాబ్‌ల నుంచి మనుషులను తెప్పించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు కేవలం రోటీ, చపాతి లకే పరిమితమైన దాబాలలో ఇప్పుడు అన్ని రకాల తెలుగు వంటకాలు లభిస్తున్నాయి. పట్టణాలు, నగరాల్లోని స్టార్ హోటళ్లకు లభించిన ఆదరణ దాబా హోటళ్లకు లభిస్తుంది. ఇక ప్రయాణంలో ఉన్న వారు దాబా హోటళ్లలో ఆహార పదార్థాలను తినేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. శాఖహార, మాంసాహార పదార్థాలను నచ్చిన రీతిలో వండి వడ్డిస్తున్నారు. అన్నింటికి మించి దాబాల వద్ద పార్కింగ్ ఇబ్బందులు లేకపోవడం గమనార్హం. పెరిగిన వ్యాపారంతో పాటు అపరిశుభ్రత, నాణ్యతలేమి చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. చాలా దాబాల్లో మద్యం సేవించేందుకు అనుమతులు ఇవ్వడంతో మద్యం ప్రియులు



దాబాలకు చేరుకుని కిక్కు ఎక్కేదాకా మద్యం సేవిస్తున్నారు. ఈ మత్తులో ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల కాలంలో ఘర్షణలతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు కొన్ని దాబాలు వేదికలవుతున్నాయి. కొన్ని దాబాలు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇటీవల ఓ దాబా యాజమాని రోజుకు మూడువేలు చెల్లిస్తే తిన్నంత తిండి తాగినంత మందు అని పబ్లిసిటీ చేశాడు. ఇలాంటివి మరికొన్ని పబ్లిసిటీలు ఉన్నాయి. మొత్తం మారిన ఆహారపు అలవాట్లు దాబా హోటళ్లకు వరంగా మారాయి. అత్యాశకు పోయి కల్తీ చేయకుండా రుచికరమైన ఆహారం అందించి అందుకు తగిన ప్రతిఫలం ఆశిస్తే దాబాల వ్యాపారం నాలుగు కాలాల పాటు వర్ధిల్లుతుంది. లేదంటే సిమెంటు గోడ తడి ఆరకముందే మూతపడుతుంది.

# కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాస్వామ్యంలో శాసనసభ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహఖశాఖల్లో ఎవరి పాత్ర వారికే ఉంటుందని ఒకరి పాత్రలోకి మరొకరు చొచ్చుకుపోకూడదని అన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా భారతదేశంలోని ప్రజలు కోర్టులపై నమ్మకాన్ని పోగొట్టుకోలేదని కొన్ని సందర్భాల్లో నిరూపితమైందన్నారు. న్యాయవ్యవస్థకు విలువలకు విడదీయరాని బంధం ఉందని, నిజాయితీ, విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తులను న్యాయవ్యవస్థ నెత్తిన పెట్టుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయ విద్యను చదవటానికి ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవృత్తిలోకి వస్తే అంత త్వరగా కేసులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కేసుల పరిష్కారానికి రాజీనే సరైన మార్గం అన్నారు. న్యాయవ్యవస్థపై ప్రభుత్వాలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి న్యాయవ్యవస్థను మరింత పటిష్ట ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా న్యాయవాదుల రక్షణకు, హక్కులకు చట్టం తీసుకురావాల్సిందేనన్నారు. అనంతరం న్యాయవాదులకు పై అంశాలపై వివరించారు. ముందుగా జస్టిస్ బి.చంద్రకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్, ఐఎఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాగం మాదవరావు, మధిర జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, ఐఎల్ఐ ప్రధాన కార్యదర్శి వై.ఉదయభాస్కర్, సహాయ కార్యదర్శి పి.పట్టాభి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, న్యాయవాదులు, ఐఎఎల్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా.. హుషారుగా..!





**ప్రజాపక్షం/పినపాక:** మండల వ్యాప్తంగా ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయి. ముందస్తుగా రైతన్నలు పొలం గట్లను ఎకరానికి ఇద్దరు చొప్పున కూలీలను పెట్టి శుభ్రం చేస్తారు. దాంతో గ్రామాల్లో వరి జోరుగా..హుషారుగా..వరి నాట్లు ఊపందుకున్నాయి. వరి నాట్లు వేయడంలో మహిళలు ప్రత్యేక పాత్ర అని చెప్పవచ్చు. ఇప్పుడున్న సమయంలో కొత్త వ్యవసాయ పద్ధతులు చేపట్టినా చివరికి కూలీలతో వరి నాట్లు వేయడంలో ఉన్నంత సంతోషం అన్నదాతలకు ఎక్కడా కనిపించడం లేదని చెప్పాలి. పనిచేసిన దాంట్లో లాభసాటి వ్యవసాయం జరుగుతుందని ఇప్పటికీ పెద్ద పెద్ద భూస్వాములు సైతం కూలీలపై ఆధారపడి మహిళల కూలీలతో వరి నాట్లు వేయడం ప్రతి గ్రామంలో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ప్రతి ఏడాదిని బట్టి వ్యవసాయ శాఖ రైతులకు ఎలాంటి ట్రైనింగ్ ఇచ్చిన యాంత్రిక పద్ధతులు ఉపయోగించి పంట రాబడి తక్కువగా ఉంటుందని చాలామందికి అపనమ్మకం. గ్రామాల్లో వానాకాలం సీజన్లో వ్యవసాయ కూలీలు వరినాట్ల విషయాల్లో మహిళలు జోరుగా హుషారుగా పనిచేస్తున్నారు. భూమి యజమాని నుంచి ఎకరాకు ఒక మూటగా కట్టుకొని మాట్లాడుకుని సభ్యులుగా ఏర్పడి వరి నాట్లు వేయడం సాగిస్తుంటారు. ఈ కాలం ఖరీఫ్ సీజన్లో వరి నాట్లు ఆడవాళ్ళకు మంచి కూలీ రేట్లు పలకడంతో వారి ముఖంలో సంతోషాలు వ్యక్తమవుతున్నాయి. సీజన్లో కొద్దిరోజుల పాటు జరిగే వ్యవసాయ వరి నాట్లు ఆడవారు ప్రత్యేక శ్రద్ధతో వరి నాట్లు సాగిస్తారని వ్యవసాయదారులు నమ్మకం. అలాగే పినపాక మండలంలో జానంపేట, దిగినేపల్లి, టీ కొత్తగూడెం తదితర గ్రామాల రైతులందరు కలిసి మగ కూలీలను తీసుకొస్తారు.మగవారు కూలీలుగా బీహార్,రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి వరి నాట్లు వేయడానికి మగ పురుష కూలీలతో గ్రామాలలో ఉన్న మహిళా కూలీలు పోటీపడి వ్యవసాయ వరి నాట్లు వేస్తూ ఉంటారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో రైతులు వరి నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈసారి వర్షాలు కొద్దిగా ఆలస్యమైనా వారం రోజులుగా విరామం లేకుండా కురుస్తుండడంతో బోర్లు, బావుల్లో పుష్కలంగా నీరు చేరింది. సీజన్ ప్రారంభంలో వర్షాలు సక్రమంగా కురియక పోవడంతో బోరు బావుల్లో నీటి మట్టాలు తగ్గిపోయాయి. తుకాలు పెరిగినా నీరు సరిపోకపోవడంతో నాట్లు ఎలా వేయాలా అని అన్నదాతలు సతమతమవుతున్న సమయంలో జోరుగా వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటలు, జలకళను సంతరించుకున్నాయి. గత సంవత్సరంలో మిర్చి సాగు ఎక్కువ పండించినప్పటికీ, ప్రస్తుతం రైతన్నలు వరి సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. భూగర్భ జలాలు పైపైకి చేరుకోవడంతో సాగునీటికి ఇబ్బంది ఉండదనే భరోసాతో వరి సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో సాగు చేస్తున్న వ్యవసాయ రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అడ్మిషన్లు తెలంగాణలో.. చదువులు ఆంధ్రాలో..!



(ఫైల్)

(మొదటిపేజీ తరువాయి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఇప్పటికే అడ్మీషన్ల ప్రక్రియ దాదాపుగా పూర్తియ్యింది. ఐతే నీట్‌లో పాటు పలు సెట్‌లో సీట్లు సాధించేందుకు విద్యార్థులను మొదటి నుండే రుద్దుతుంటారు. ఇందు కోసం ప్రత్యేకమైన ఫీజులు కూడా వసూళ్లు చేస్తున్నారు. కానీ కొన్ని స్వార్థ పూరిత కాలేజీలు ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిస్తున్నాయి. ఇక్కడే చదువుతున్నట్లు రిజిస్ట్రర్‌లో ఆయా విద్యార్థుల పేర్లు నమోదు చేసి ఉంటాయి. వారు ప్రతి రోజూ కాలేజీకి వచ్చి పాఠాలు వింటున్నట్లుగా కూడా చూపుతారు. కానీ ఆ విద్యార్థులు మాత్రం ఆంధ్రాలోని కొన్ని ప్రైవేటు కాలేజీల్లో హాజరవుతూ పాఠాలు వింటుంటారు. కేవలం పరీక్షల సమయంలో మాత్రమే అక్కడి నుండి ఇక్కడికి వచ్చి పరీక్షలు రాస్తుంటారు. అంటే తెలంగాణ చదువులపై విద్యార్థులు తల్లిదండ్రులకు గానీ వారిని ప్రోత్సహించే యాజమాన్యాలకు గానీ నమ్మకం లేదనే వాస్తవం అర్థమవుతోంది. ఆంధ్రాలో చదివే ఇక్కడి విద్యార్థుల్లో పలువురికి ఫీజు రీయింబర్స్మెంట్ సదుపాయం కూడా ఉండటం గమనార్హం అంటు చర్చించుకుంటున్నారు. ఇక్కడి ప్రభుత్వం నుండి ఫీజురీయింబర్స్మెంట్ పొందుతూ ప్రక్క రాష్ట్రంలో చదువులు సాగించే వారు ముమ్మాటికీ ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిస్తున్నట్లే అంటూ పలువురు వాదిస్తున్నారు.

### విద్యార్థులకు ద్రోహం....

మంచి ర్యాంకులు రావాలంటే ఆంధ్రా చదువులే కరెక్ట్ అంటూ ఇక్కడి విద్యార్థులను ర్యాంకులు, కాసుల కోసం అక్కడికి పంపిస్తున్న కాలేజీల యాజమాన్యాలు తోటి విద్యార్థులకు ద్రోహం చేస్తున్నాయి. కేవలం ర్యాంకులు సాధించి సీట్లు తెచ్చుకునేందుకే అక్కడికి పోవడం వల్ల ఇక్కడే ఉండి చదివే వారు తీవ్ర నష్టపోతున్నారు. ప్రధానంగా తెలంగాణలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అధికంగా ఉండటంతో మెడిసిన్‌లో గవర్నమెంట్ సీటు సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ ద్రోహానికి తెరలేపినట్లు తేటతెల్లమవుతోంది. పర్యవేక్షణా లోపాల వల్లే ఇలాంటివి జరుగుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ద్రోహానికి తెరలేపుతున్న కళాశాలలపై చర్యలు తీసుకుని ఇక్కడి విద్యార్థులకు మేలు చేయాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

### నాదృష్టికి రాలేదు : వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ విద్యాధికారి

తెలంగాణ కాలేజీల్లో అడ్మీషన్లు పొంది ఆంధ్రాలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులపై తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. పెద్దపెద్ద పట్టణాల్లో ఇంలాటి తంతు సాగుతున్నట్లు విన్నాం, కానీ ఈ జిల్లాలో అలా వినలేదు. ఫిర్యాదులు అందితే తనిఖీ నిర్విహించి వాస్తమని తేలితే ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకుంటాం.

# మొక్కలు నాటాలి, పర్యావరణం పెంచాలి

**ప్రజాపక్షం / పాల్వంచ :** ప్రతీ ఒక్కరు తమ బాద్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచేందుకు కృషి చేయాలని స్టేట్ మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల పరిధి సోములగూడెంలో సొసైటీ పాలక వర్గం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా కొత్వాల మాట్లాడుతూ ... మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించినపుడే ఆశయం నెరవేతుందని అన్నారు. మొక్కలతో వాతావరణంలో కాలుష్యం తగ్గుతుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, సబ్యులు చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వర రావు, భూక్యా కిషన్, సిఈఓ లక్ష్మినారా



యణ, సోములగూడెం పంచాయితీ కార్యదర్శి కందగట్ల శ్యామ్, మాజీ ఎంపిటిసి భూక్యా శంకర్, కళారావు, కలకొండ నరసింహారావు, జగధీశ్వర్‌రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం




**-సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా**
**-కొత్తగూడెం శాఖ కార్యదర్శిగా రావుల హన్మంతరావు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో 14, 15 డివిజన్ కొత్తగూడెం సిపిఐ మహాసభ జంగాల వలరాజు, చింతకాయల లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ఎస్‌కె జానిమియా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు సాగించి పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఖమ్మం కార్పోరేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని ఆయన కోరారు. డివిజన్లలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగె వెంకన్న, రావుల సంజీవరావు, కోలా ఎల్లయ్య, రాపోలు ఏడుకొండలు, మేడా చిన్ని, భూమా రామ్మూర్తి, లక్కా వీరయ్య, ఎస్‌కె రజబ్‌అలీ, దుగ్యాల వెంకన్న, పొట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడెం శాఖ కార్యదర్శిగా రావుల హన్మంతరావు...**




మహాసభలను పురస్కరించుకుని ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం సిపిఐ శాఖ కార్యదర్శిగా రావుల హన్మంతరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రావుల హన్మంతరావుతో పాటు సహాయ కార్యదర్శులుగా మాకనబోయిన నాగేశ్వరరావు, పకీర్ సాహెబ్‌లతో పాటు 21 మందితో కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రావుల హన్మంతరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కొత్తగూడెం శాఖ పరిధిలోని ప్రాంతాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# నేడు సిపిఐ నగర మహాసభ

**-హాజరుకానున్న పువ్వాడ, కూనంనేని**

**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఐ ఖమ్మం నగర మహాసభ ఆదివారం ఉదయం 10 గంటలకు ముస్తఫానగర్‌లోని సెంట్ మేరీస్ హైస్కూల్‌లో జరుగుతుందని నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. ఈ మహాసభకు ముందు స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి మహాసభ ప్రాంగణం వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఏ పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని జానిమియా తెలిపారు. మహాసభకు 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.

# వ్య.కా.స అధ్యక్ష, కార్యదర్శులుగా తాటి, సిద్దినేని





**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్‌లు ఎన్నికయ్యారు. జిల్లా మహాసభలో వీరిద్దరితో పాటు 19 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. తాటి వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పనిచేస్తూ గతంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పని చేశారు. సిద్దినేని కర్ణకుమార్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షునిగా పని చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడతామన్నారు.

# వ్యవసాయ కార్మికుల పట్ల పాలకుల వివక్ష




**-పేదలకు భరోసా ఇవ్వాలి**
**-వ్య.కా.స జిల్లా కార్యదర్శి కర్ణకుమార్**

**ప్రజాపక్షం/ఖమ్మం :** వ్యవసాయ కూలీల పట్ల పాలకులు వివక్ష ప్రదర్శిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ ఆరోపించారు. కలిసి రాని కాలం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీ సమావేశం శనివారం గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కర్ణకుమార్ మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని అందుకే వ్యవసాయ రంగ సబ్సిడీలను ఎత్తివేస్తుందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే వారి కోసం రూపొందించిన జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుందని కర్ణకుమార్ ఆరోపించారు. పని దినాలు తగ్గించడంతో పాటు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి భవిష్యత్తులో ఈ పథకాన్ని రద్దు చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ పథకాన్ని కొనసాగిస్తూ నిధుల కేటాయింపు పెంచి రోజు రూ. 800 కూలీ గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కర్ణకుమార్ కోరారు. ఆరు హామీల అమలు చేయడంతో పాటు రైతు భరోసా రీతిలో ఇందిరమ్మ భరోసా క్రింద ప్రతి కుటుంబానికి రూ. 12వేలు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో పగిడిపల్లి ఏసు, పిట్టల రాంబాబు, మేళ్లచెరువు వీరబాబు, బత్తిని సీతారాములు, బానోత్ చీనా, గోగుల ఆది, అయోధ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నేత సంగిపు నర్సింహారావు మృతి

**- నివాళులర్పించిన సిపిఐ నాయకులు**





**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలోని మడుపల్లికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త సంగిపు నర్సింహారావు(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న స్థానిక సిపిఐ నేతలు నర్సింహారావు పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు మాట్లాడుతూ నర్సింహారావు మృతి పార్టీకి తీరని లోటన్నారు. సిపిఐ నిర్వహించిన అనేక ప్రజా పోరాట ఉద్యమాల్లో నర్సింహారావు ఉద్యమానికి ముందు నడిచే వారన్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తని కోల్పోవడం బాధాకరమని, నర్సింహారావు కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పంగా శేషగిరిరావు, జల్లా బ్రహ్మం, రంగు నాగకృష్ణ, అన్నవరపు సత్యనారాయణ, సిలువేరు శ్రీనివాసరావు, నర్సింహారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** నానో యూరియా ప్రయోజనాలు, వాడకంపై మధిర ఎడిఏ విజయ్‌చంద్ర శనివారం క్షేత్ర పదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, ఖర్చు తగ్గుతుందని, పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించారు. 2నుంచి 4మి.లీ నీటిలో కలిపి పిచికారి చేయాలని, యూరియాని ఒకేసారి కాకుండా పంటలో దఫ దఫాలుగా వేసుకోవాలని సూచించారు. నానోయూరియా అన్ని రకాల పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని, తద్వారా పంట పెట్టుబడి తగ్గుతుందని వివరించారు. ఆయిల్‌ఫామ్ పంటను సందర్శించి రైతులకు మన మండలంలో ఫామాయిల్ విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.సాయిదీక్షిత్, వ్యవసాయ విస్తరణాధికారి టి.జిష్ణు, ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మంరూరల్ మండల తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను మున్నేరు, చెరువులు, వర్షాధారబావుల వద్దకు వెళ్లకుండా చూడాలన్నారు. అలాగే వర్షాలు వచ్చినప్పుడు వాగులు దాటడం, వాగులు, చెరువుల వద్ద సెల్ఫీలు దిగడం, చెరువులు వద్ద చేపలు పట్టడం, ఈతకు వెళ్లడం వంటి పనులు చేయవద్దన్నారు. రైతులు వర్షాల సమయంలో పంట పొలాల వద్దకు వెళ్లవద్దని పిడుగుపాటు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. పశువులను చెరువులు, వాగుల దగ్గరికి పంపకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలనుసారం ముందస్తు చర్యలను సైతం తీసుకుంటున్నట్లు తెలిపారు. పొరపాటునో ప్రమాదాన్ని కొని తెచ్చుకొనో విలువైన ప్రాణాలను పనంగా పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామా



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** చిమ్మపుడి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామా చేశారు. శనివారం చిమ్మపుడి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి. నరేష్, ఎల్. వెంకటరెడ్డి, కె. నరేష్, ఎస్‌కె మీరాంబీ లు తమ రాజీనామా పత్రాన్ని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు జోనేబోయిన పాపయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీలో జరుగుతున్న పరిణామాల వల్ల తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించారని వారు తెలిపారు. ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఎటువంటి ప్రమేయం లేదని వారు తెలిపారు. కానీ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తుది జాబితా తయారైందన్న విమర్శలు గ్రామంలో వినిపిస్తున్నాయన్నారు. అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని గ్రామంలో ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకపోవడంతో తాము ఇందిరమ్మ కమిటీకి రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన అర్హులై ఉన్న కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగిందని వారు తెలిపారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన శ్రీహర్షిత



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలోని మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏసుపోగు శ్రీవర్షిత అత్యంత ప్రతిభను కనబర్చి ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తోట నర్సింహారావు తెలిపారు. శ్రీవర్షిత పట్టుదలతో శ్రమించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఖమ్మం జిల్లాస్థాయిలో ర్యాంకు సాధించటంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించిన శ్రీహర్షిత పాఠశాలలో చదువుతున్న మిగితా విద్యార్థులకు సైతం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన శ్రీహర్షితను ఆయనతో పాటు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, గ్రామపెద్దలు తదితరులు అభినందించారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వసతుల కల్పన



-ఉత్తమ ఫలితాలు సాధించాలి
-మరమ్మతులపై నివేదిక అందించాలి
-రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన కలెక్టర్



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డా॥ బిఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికల), కోయచలక క్రాస్ రోడ్డులోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో రూ. 1.50 కోట్లతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం, వాటర్ ట్యాంకుకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలన్నారు.గురుకులంలోని డార్మెటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మతు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్‌లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డా॥ బిఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో పది లక్షలతో చేపట్టిన పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా రెండు డార్మెంటరీ బ్లాక్‌ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు గదులను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుకుని ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మన జిల్లా నుంచి గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థినిలకు ప్రతి రోజు కొంత సమయం చదువుకు నేవిధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో కోతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో అవసరమైన గ్రీల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహాత్మ జ్యోతిబా పూలే విద్యా సంస్థల వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని, టాయిలెట్ బ్లాక్ మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. కమ్యూనిటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపరాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా॥ పురందర్, ప్రిన్సిపాల్లు విజయదుర్గ, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్‌సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# రేపు సిపిఐ కొణిజర్ల మండల మహాసభ

ప్రజాపక్షం/ కొణిజర్ల : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కొణిజర్ల మండల 18వ మహాసభ ఈనెల ఏడున తనికెళ్ల గ్రామంలో జరుగుతుందని మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దమాళ్ల వెంకటేశ్వరరావు (పివిరావు), యాసా వెంకటేశ్వరరావు లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఏడున సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ వైరా నియోజక వర్గ ఇంచార్జి యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# 9న వైరా మండల సిపిఐ మండల మహాసభ

**-అయిలూరు శ్రీనివాసరెడ్డి స్థూప ఆవిష్కరణ**
**-హాజరుకానున్న సిపిఐ నేతలు**

ప్రజాపక్షం/వైరా: వైరా మండల సిపిఐ 17వ మహాసభ ఈ నెల9న వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం సమీపంలో జరగనుంది. అదేరోజు కామ్రేడ్ అయిలూరి శ్రీనివాసరెడ్డి నూతన స్థూపాన్ని సిపిఐ నేతలు ఆవిష్కరించనున్నారని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్‌తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ మండల మహాసభను విజయవంతం చేయాలని గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవ్వండి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: రాబోవు ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవ్వాలని, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు తమ్మినేని నవీన్ పిలుపునిచ్చారు. శనివారం తెల్లారుపల్లిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో ఉండాల్సిన వ్యూహాలపై పలు సూచనలు చేశారు. 14,15,16వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 108 వాహనంలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : 108 వాహనంలో పండంటి మగబిడ్డకు తల్లి శుక్రవారం రాత్రి 10గంటల సమయంలో జన్మనిచ్చింది. 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోలేబోయిన కృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని చంద్రుతండాకు చెందిన త్రివేణి పురిటి నొప్పులతో బాధపడుతున్న సమాచారం 108కి సమాచారం అందించగా వెంటనే స్పందించి 108 పైలెట్ సక్రు, ఈఎంటి కృష్ణ గమ్యస్థానానికి చేరుకోగానే త్రివేణికి పురిటి నొప్పులు అధికం కావడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఈఎంటి కృష్ణ త్రివేణికి సుఖమైన ప్రసవం జరిపించగా త్రివేణి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్య కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఈఎంటి కృష్ణ తెలిపారు. 108 వాహనంలో ఎంతో మంది పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీస్త్రీలకు సుఖమైన ప్రసవాలు జరిపించామని, ఆపదలో ఉన్న ప్రజలకు వైద్య సేవలందించడంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. 108 వాహనంలో త్రివేణికి సుఖమైన ప్రసవం జరిపించిన ఈఎంటి కృష్ణ, పైలెట్ సక్రుకు త్రివేణి కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలను పరిష్కరించాలని భట్టికి వినతి



ప్రజాపక్షం/ బోనకల్ : మండల పరిధిలోని రావినూతల గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని రావినూతల సొసైటీ ఛైర్మన్ మైనేని నారాయణ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి విన్నవించారు. రావినూతల గ్రామంలో సిసి రోడ్లు, బిడి తండా నుండి దద్దుకూరి ముత్యాలమ్మ గుడి వరకు బిటి రోడ్డు, గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే లింకురోడ్లు వేయాలని పలు సమస్యలను భట్టివిక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుండ రామకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళూరి రవి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ జానీబాషా, బోనకల్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్కే బడే, ఇందిరమ్మ కమిటీ మెంబర్ బంధం సైదులు, సొసైటీ డైరెక్టర్ జొనబోయిన గోవింద తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ బోనకల్ : ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన అసంఘటిత కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి కార్మిక, కర్షక విద్యార్థి, యువజన, మహిళ, ప్రభుత్వ, ప్రైవేట్ సంఘాల్లో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలు అయితే 300మందిలోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యధేచ్ఛగా కార్మికులను తొలగించుకునే అవకాశం ఉందన్నారు. కార్మికులు తమ యూనియన్ నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు కార్మికులకు గల స్వేచ్ఛపై బిజెపి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందన్నారు. గత మూడున్నర దశాబ్దాల్లో కేంద్రంలో పాలక వర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో దాడి చేస్తూనే ఉన్నాయని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల పరిరక్షణలో భాగంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్.ఖాదర్‌బాబా, బంధం గోవర్ధన్, సుధాకర్ దాసరి శ్రీను, అంతోటి ఏసు, రామన సరోజిని, మంద తులసమ్మ, కొంగర భాస్కర్‌రావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం




ప్రజాపక్షం/ బోనకల్ : మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి ఆదివారం నిర్వహించే వైద్యశిబిరంలో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బిపి, షుగర్ పేషెంట్లకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు, ఈ వైద్యశిబిరంలో ప్రముఖ జనరల్ వైద్యులు టి.పవన్‌కుమార్, డి.సాయికుమార్, ఎల్.లావణ్యలు వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరానికి మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు.

# బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీహరి



ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి సిఐగా శ్రీహరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సత్తుపల్లి సిఐగా పని చేసిన టి.కిరణ్ బదిలీ అవ్వటంతో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీహరిని సత్తుపల్లికి బదిలీ చేశారు. ఈ మేరకు శ్రీహరి బాధ్యతలు తీసుకున్నారు.

# సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మికుల మద్దతు




**-సమ్మెను జయప్రదం చేయండి**
**-కార్మిక సంఘాల పిలుపు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మిక సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల జేఏసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పదేళ్లుగా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుందన వారు ఆరోపించారు. ఎనిమిది గంటల స్థానే 12 గంటల పని విధానాన్ని తెచ్చేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సార్వత్రిక సమ్మె రోజు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మందా వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మ విష్ణువర్ధన్, టియుసిఐ నాయకులు జి.రామయ్య, బిఆర్‌టియు నాయకులు ఎండివై పాషా, ఐఎన్‌టియుసి నాయకులు ఎం. జయరాజు తదితరులు ప్రసంగించగా కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాగమణి, జనక శ్రీను, నర్సింహారావు, సుజాత, హేమలత, సత్తార్ పాల్గొన్నారు.

# బిఎల్‌ఒలకు శిక్షణ తరగతులు : ఆర్‌డిఓ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** రాబోవు స్థానిక ఎన్నికలకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఎన్నికల పట్ల నిర్వర్తించవలసిన బాధ్యతలను, నియమ నిబంధనల గురించి బూతు స్థాయి అధికారులు (బిఎల్‌ఒ) లకు శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పెనుబల్లి రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఆర్డీవో రాజేందర్ హాజరై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామ్ 6,7, 8 లను ఎలా ఉపయోగించాలో వివరించారు. బూతు స్థాయిలో ఓటర్ల జాబితాలు పరిశీలించి చేర్పులను, తొలగింపులను 6,7,8, ఫామ్ లను వినియోగించాలని తెలిపారు. అదే విధంగా మరణించే వారి జాబితాను తొలగించే క్రమంలో సంబంధికుల సమాచార పత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. బూతు స్థాయి అధికారుల నుండి పై అధికారుల వరకు ఇటువంటి తప్పుడు నివేదికలను పొందుపరిస్తే ఎన్నికల నిర్వహణ చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. బిఎల్‌వోలు భార్యాభర్తలు వేరువేరు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే ఒకే బూతులోఓటు ఉండే లా బాధ్యతలు నిర్వహిస్తారని అన్నారు. బిఎల్వోలను నియోజకవర్గస్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియమిస్తారని తెలిపారు. అధికారుల సూచనలను సలహాలను, నియమ నిబంధనలను అనుసరించి బి ఎల్ వోలు బాధ్యతలు నిర్వర్తించాలని ఆర్డీవో రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ సూర్యనారాయణమూర్తి, ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

# విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి




**ప్రజాపక్షం/వైరా:** విద్యార్థులు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వవిద్యాలయం గీత అన్నారు. వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీఏనజ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నమీనజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్ విద్యా మండలి ఈ మధ్యకాలంలో విద్యార్థుల యొక్క మానసిక వికాసానికి, వెల్‌నెస్ హార్ట్‌ఫుల్‌నెస్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిత్వ వికాసంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యఅతిధిగా పాల్గొని ఉపదేశకుల గీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విలువలు గురించి తెలుసుకోవాలని విద్యార్థి దశలో మంచి క్రమశిక్షణతో చదివతే భవిష్యత్తు జీవితం చాలా సంతోషంగా గడపవచ్చని తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ముందు పోవాలని తెలిపారు. అంకితభావంతో విద్యార్థులు చదువుకోవాలని తెలిపారు. నేర్చుకోవాలని తపనతో చదవాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు. అధ్యాపకులు చెప్పేటప్పుడు విద్యార్థులు శ్రద్ధగా వినాలని విజ్ఞప్తి చేశారు. మనల్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్‌లు స్వప్న, ఎన్.ప్రసాద్‌బాబు, సుధాకర్, సర్వేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా అధికారిని కలిసిన మద్దూర్ యూనియన్

**కార్మికుల సమస్యలపై చర్చించిన ఖాజా బాబా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా లోఅధికారిగా రాజేంద్ర బాబు ను సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ పర్సనల్ అధికారి నియమించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయనను రైల్వే మద్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ కాజా బాబా, కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాబా మాట్లాడుతూ, బిడిసిఆర్ సెక్షన్ నందు పనిచేస్తున్న కార్మికుల పక్షాన అనేక సమస్యలను రాజేంద్ర బాబు ముందు ఉంచారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెను వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తాన ని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, సిగ్నల్ అధికారి మునయ్య, టిఆర్డి వీరన్న,మజ్దూర్ యూనియన్ నాయకులు, బసవరీ పుల్లయ్య, ఓం కుమార్, శంకర్, లక్ష్మణ్, మురళి, సరోజ్ కుమార్, అరుణ్, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్థి ఆత్మహత్య



**ప్రజాపక్షం/ఖమ్మం :** పరీక్షల్లో ఫెయిల్ అవడంతో ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముదిగొండ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే... వల్లాపురం గ్రామానికి చెందిన యశ్వంత్ (19) బిటెక్ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. పరీక్షల అనంతరం కిష్టాపురంలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని తెలిసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సమ్మెను జయప్రదం చేయండి

**-ఆటో కార్మికులకు జేఏసి పిలుపు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జులై తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని జేఏసి నేతలు పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె జరుగుతుందని జేఏసి నేతలు తెలిపారు. పదేళ్ల జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా విధించే భారత న్యాయ సంహితలోని సెక్షన్ 106/1/2లను రద్దు చేయాలని జేఏసి నేతలు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పేరబోయిన మోహన్‌రావు, జాకీర్, సిఐటియు నాయకులు జిల్లా ఉపేందర్, రాందాస్, టిఎన్‌టియుసి నాయకులు రవీందర్, టియుసిఐ నాయకులు శ్రీను, లక్ష్మి నారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ప్రధాని మోడీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రామిశెట్టి పుల్లయ్య భవన్ నందు అఖిలపక్ష సమావేశం నిర్వహించగా సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిధులు తగ్గింపు సెక్యులర్ రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ బిజెపి అమలు చేయాలని చూస్తుందన్నారు. వాటి వలన ప్రజలకు జరిగే నష్టాలకు వ్యతిరేకంగా 9న నిర్వహిస్తున్న సమ్మెలో అన్ని పార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కడియం శ్రీనివాసరావు, మెట్టు కృష్ణ, సిపిఎం నాయకులు సగుర్తి సంజీవరావు, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన జమలాపురం పాఠశాల విద్యార్థి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మండల మొదటి స్థానం సాధించిన జమలాపురం గ్రామానికి చెందిన పాముల వరుణ్‌సందేశ్ బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారని హెచ్ఎం నాగులవంచ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రిబుల్ ఐటిలో సీటు సాధించడం పాఠశాలకు, గ్రామానికి గర్వంగా ఉందన్నారు. ఉత్తమ భోధనతో పాటు విద్యార్థులు ఎలా ఉండాలి అనే దానిపై దిశా నిర్దేశం చేసే పాఠశాల ఉపాధ్యాయుల సారధ్యంలో చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమంచి పబ్లిక్ పరీక్షల్లో ఎర్రుపాలెం మండల టాపర్‌గా నిలిచాడని అన్నారు. ట్రిపుల్ ఐఐటి బాసరలో సీటు సాధించిన వరుణ్‌సందేష్‌ను జమలాపురం ఆలయ మాజీ ఈఓ అల్లూరి విష్ణుమూర్తి, ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు ముల్పూరు శ్రీనివాసరావు, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మ ణరావు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/పాల్వంచ :** కార్మికుల హక్కులు కాపాడాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటూ ఈ నెల 9వ, తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, జాతీయ సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం స్థానిక సిఆర్ భవన్‌లో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వర రావు అధ్యక్షతన కార్మిక, రైతు సంఘాల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ...పోరాటాలతో సాధించుకొన్న కార్మికుల హక్కులను కాలరాసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల పని భద్రత కల్పించాలన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు పెంచాలని, పాలక ప్రభుత్వాలు కార్మికుల రక్షణకై వారికి అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈ నెల 9వ, తేదీన జరుపతలపెట్టి దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు జలీల్, సిఐటియు జిల్లా నాయకులు దొడ్డా రవికుమార్, టియుసిఐ జిల్లా నాయకులు వేల్పుల రమేష్‌లు, ఏఐటియుసి జిల్లా నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాస్, వై. వెంకటరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీనివాస్, క్రిష్ణ, అల్లి వెంకటేశ్వర్లు, మేక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో మారిన ఫోన్ నెంబర్లు

**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ సబ్ డివిజన్ పరిధిలో గల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి నూతన ఫోన్ నెబంర్లు కేటాయించామని ఆ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచ డివిజనల్ ఇంజనీర్ (డిఈ) 871248549, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ 8712485951, పాల్వంచ టౌన్ 1వ, సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ 871248952, గాంధీనగర్, శ్రీనగర్, అయ్యప్పనగర్, గొల్లగూడెం, ఒడ్డుగూడెం, గోవర్ధనగిరి కాలనీ, శ్రీనివాస కాలని, కుంటినాగులగూడెం, పేట చెరువు, గుడిపాడు గ్రామాలకు చెందిన ఒకటవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485954, నవభారత్, శేఖరం బంజర, మంచికంటి నగర్, ఎర్రగుంట, జగ్గుతండా, సోనియా నగర్, కేసిఆర్ నగర్, పాలకొయ్య తండా, రాజీవ్ నగర్ కు చెందిన రెండవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485955, గట్టాయిగూడెం, సీతారామ పట్నం, కరకవాగు, గాజులగూడెం ఒకటవ లైన్ మెన్ ఫోన్ నెంబర్ 8712485956, పాత పాల్వంచ, సంజయ్ నగర్, జ్యోతి నగర్, ఇండస్ట్రియల్ ప్రాంతం, బంగారుజాల రెండవ లైన్ మెన్ 8712485957, పాల్వంచ టౌన్ రెండవ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ 8712485962, మార్కెట్, బొల్లోరిగూడెం, కాంట్రాక్టర్స్ కాలని, బాపూజి నగర్, బస్ స్టాండ్ ఏరియా, రాహుల్‌గాంధీ నగర్, ఇందిరా కాలని, హమాలి కాలనీల ఒకటవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485963, నెహ్రూనగర్, శివనగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలని, తెలంగాణ నగర్, వెంకటేశ్వర హిల్స్ కాలని, వనమా కాలని, వెంగళరావు కాలని, ప్రశాంత్ కాలనీ రెండవ లైన్ ఇన్స్‌పెక్టర్ 8712485964 అను ఫోన్ నెంబర్‌లు నూతనంగా కేటాయించామని కావునా ప్రజలు సహకరించాలని కోరారు.

# ‘సీతారామ’తో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం



**ప్రజాపక్షం/కల్లూరు:** సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారబోతుందని గృహ నిర్మాణ శాఖ చైర్మన్ మువ్వా విజయ బాబు తెలిపారు. నిలిచిపోయిన సీతారామ ప్రాజెక్టు ను పాత బిల్లులను చెల్లించి నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నామని అన్నారు. కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే సీజన్ కల్లా సీతారామ ప్రాజెక్టు పూర్తవుతుందని, ప్రతి ఎకరాకు నీరు అందించి రైతుల కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వివరించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నీటిపారుదల శాఖ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు రాష్ట్రంగా మార్చి వెళ్లిందని కాంగ్రెస్ ప్రభుత్వం దానిని మార్చివేసి రైతుల కలలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. అనంతరం లింగాలలోని కాలు ఆపరేషన్ అయిన మంగపతిని అదేవిధంగా చెన్నూరులో చంటి కుటుంబంలో అనారోగ్యంతో ఉన్న వారిని రావికంపాడు లో ఉన్న ఉపేంద్ర కుటుంబాన్ని పరామర్శించి పలకరింపులు చేశారు. ఆయన వెంట జనార్ధన్, చంటి, ఉపేంద్ర, బొజ్జ లోకేష్, కట్ట గోపాలరావు, మాజీ సర్పంచ్ పసుమర్తి మోహన్ రావు లతోపాటు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# మమత కుటుంబానికి బియ్యం వితరణ



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని అప్పయిగూడెం పంచాయితీ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పులసం భద్రం సతీమణి పులసం మమత(42) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న వైరా మాజీ ఎంఎల్‌ఏ లావుడియా రాములు నాయక్ వారి కుటుంబానికి అండగా 50కేజీల బియ్యంను స్ధానిక నాయకులు అజ్మీర వీరన్న చేతుల మీదుగా అందించారు. అదే విధంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్ధానిక నాయకులు పులసం లక్ష్మయ్య, పులసం సంపత్, బాలకృష్ణ, వట్టం భద్రయ్య, నాలి నాగేందర్, జర్పుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డ్రైవర్స్‌కు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం /కొత్తగూడెం టౌన్ :** సింగరేణిలో పని చేస్తున్న కన్వీయన్స్ డ్రైవర్లకు శనివారం నాడు .కొత్తగూడెం ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో ట్రాన్స్పోర్ట్ జిఎం ఎం రామనాథం ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబల్యు కిష్టాపర్ ల చేతుల మీదగా మొట్టమొదటిగా సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఇటీవలనే నూతనంగా ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం రామనాథం కన్వీయన్స్ డ్రైవర్స్ ఫ్లవర్ బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం అధికారులు,యూనియన్ నాయకులు కలసి కార్పొరేటు ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణిలో 2022 నుండి సీఎంపిఎఫ్ ప్రైవేటు డ్రైవర్లకు ప్రారంభమైనదని దానికి సంబంధించిన 2022 23 మార్చి వరకు కటింగ్ అయిన పిఎఫ్ నగదు వివరాలను నమోదు చేశారని, అతి కొద్ది రోజులలో 2023 24 సంవత్సరం కి సంబందించినవి తెలియజేస్తారని, 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు సీఎంపిఎఫ్ ఆన్లైన్లో అప్డేట్స్ చూసుకోవాలని సూచించారు. ప్రతి డ్రైవర్ సీఎంపిఎఫ్ నగదును తమ భవిష్యత్తు అవసరాల కోసం ఉపయోగించుకొని, సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.సీఎంపిఎఫ్ పాస్ బుక్కులు ఇప్పించడానికి కృషి చేసిన ఏఐటీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామసేసయ్య , నాగరాజు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జె.మధుకుమార్, నాగిరెడ్డి నరసింహారావు, రవి, పవన్, లోకేష్, ముత్తర్ రామస్వామి, రామానుజం నరేష్, లక్ష్మీనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** బిజెపి రాష్ట్ర అద్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న రామచంద్రరావు సారధ్యంలో, తెలంగాణలో బాజాపా అధికారం చేపట్టడం ఖాయమని పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. నూతన అద్యక్షుడు రామచందర్ రావును నంబూరి శుక్రవారం హైద్రాబాద్ లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యావంతుడు, సీనియర్ అడ్వకేట్, విద్యాభ్యాసం నుంచి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి బిజెపి పార్టీలో కిందిస్థాయి నుంచి ఎదిగి, నేడు రాష్ట్ర అధ్యక్షుడి పదవి సాధించిన రామచంద్ర రావుకి సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తరపున, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు బాజాపా నాయకులు. సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలం వెంకటాపురం అల్లుడైనటువంటి రామచంద్ర రావుకి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలతో అభినవభావ సంబంబముందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరం రాజు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతలను విస్మరించరాదు

## - నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** అధికారులు తమ బాధ్యతలను సక్రమంగానిర్వహించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ ఆపరేషన్ డైరెక్టర్ టి. మధుసూధన్ అన్నారు. స్థానిక జెన్‌కో ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లా విద్యుత్ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నెలవారీ విద్యుత్ సరఫరా, తలెత్తుతున్న అవాంతరాలను అధిగమించటానికి అధికారులు తీసుకొంటున్న చర్యలు, విద్యుత్ నియంత్రికల నిర్వాహణ, నూతన విద్యుత్ లైన్‌లు, నియంత్రికల నిర్మాణం, సబ్ స్టేషన్‌ల, ప్రమాదాలు, నివారణకై తీసుకొంటున్న చర్యలు, వినియోగ దారులు, రైతులకు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... పూర్తి రక్షణ పరికరాలు, వాటి ఉపయోగాలను సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది ఎట్టి పరిస్థితిలోనైనా సేఫ్ కిట్‌తో విధులు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ కనెక్షన్‌లు వినియోగదారులు కోరిన వెంటనే పరిశీలించి సేవలను అందించాలన్నారు. అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి వినియోగ దారులకు నాణ్యమైన సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ మహేందర్, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ డిఈలు, ఏఈలు, జిల్లా అకౌంట్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

**ప్రజాపక్షం/పినపాక:** జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని, మాదిగ అమరులను స్మరించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. శనివారం పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి , జానంపేట గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకష్ణ మాదిగ నేతత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9% రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 7 న ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వరికిల్ల వీర్రాజు, గ్రామ నాయకులు, వరికిళ్ల లాలయ్య, వరికిల్ల కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.